


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 305 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 15 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# పోర్ట్‌బ్లెయిర్ పేరు శ్రీ విజయపురంగా మార్పు

## - కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్



**అక్షర విజేత, అమరావతి,**
అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌ను శ్రీ విజయపురంగా మార్చాలన్న కేందప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు, వలసవాద పాలనకు గుర్తుగా ఉన్న పేరును తీసేయడం భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును 'శ్రీ విజయపురం' గా కేందప్రభుత్వం మార్పు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు. వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ, భారతదేశం సాధించిన విజయాలకు గుర్తుగా 'శ్రీ విజయపురం' పేరు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కొనియాడారు. భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## వేగంగా గన్నవరం విమానాశ్రయ విస్తరణ

- జూన్ నాటికి పూర్తి చేయాలని మంత్రి రామ్మోహన్ ఆదేశం
- అధికారులు, ప్రజాప్రతినిధులతో విస్తరణపై సమీక్ష



**అక్షర విజేత, విజయవాడ**
విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సాధారణ పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర అధికారులతో కలిసి విజయవాడ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ విజయవాడ విమానాశ్రయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యత కింద చేపడుతున్నామన్నారు. జూన్ 2025 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు 52 శాతం మాత్రమే పనులు పూర్తి చేయడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు, మెటీరియల్ కొరత లేదని, అయినప్పటికీ ఆలస్యానికి కారణాలపై ఆరా తీశారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పనులు కొంతమేర మందగించాయని, వేగవంతం చేసి నిర్దేశిత సమయానికి పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. విజయవాడ విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి

- నలుగురు అధికార ప్రతినిధుల నియామకం
- రోజా, యాంకర్ శ్యామలకు చోటు



**అక్షర విజేత, అమరావతి,**
ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులకు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజక వర్గాల ఇన్‌ఛార్జీలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అధికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు



కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైసీపీ అధికార ప్రతినిధుల లిస్ట్ విడుదలైంది. అందులో మాజీ మంత్రి రోజా, యాంకర్ శ్యామల కూడా ఉన్నారు. మహిళా కోటాలో వారిద్దరికీ ప్రయారిటీ ఇచ్చారు జగన్. ఇప్పటికే వారికి ఫైర్ బ్రాండ్లు అనే పేరుంది. గత ఎన్నికల సమయంలో రోజా, శ్యామల.. ఇద్దరూ చంద్రబాబు, పవన్‌ని బాగా టార్గెట్ చేశారు. ఇప్పుడు కూడా వారికి అదే పని అప్పజెప్పారు జగన్. అధికార ప్రతినిధులుగా వైసీపీ నలుగురు పేర్లను ప్రకటించింది. భూమన కరుణాకర్ రెడ్డి, 2లో

## ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసు

### - వెంకటలక్ష్మి వ్యాఖ్యలపై తమ్ముళ్ల ఆగ్రహం



**అక్షర విజేత, అమరావతి,** ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదంటూ ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి చేసిన వ్యాఖ్యలపై తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు. ఇతర రాష్ట్రాల మహిళల

## గోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం



2లో

**తిరుపతి అక్షర విజేత,**
గోవిందరాజస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం వైభవంగా

# ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసు



విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, ఆమె ముంబయికి చెందిన మహిళ కాబట్టి మహరాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ వెంకటలక్ష్మి ఇచ్చిన ఉచిత సలహాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము సుమోటోగా కేసు తీసుకోలేమంటూ ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ చెప్పిన మాటలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఉన్నత చదువులు చదివిన కాదంబరి ముందుగా ఏపీ మహిళా కమిషన్‌ను ఎందుకు ఆశ్రయించలేదని బాధితురాలిపైనే ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ప్రశ్నలు సంధించడంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'మహిళకు అన్యాయం జరిగితే మాకు సంబంధం లేదని అంటావా. ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి నువ్వు మాయని మచ్చ. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్నికలకు ముందు నీకు పదవి వరించింది. వైసీపీ నాయకుల తప్పులు మీకు కనిపించడం లేదా?. ఇతర రాష్ట్ర మహిళలకు మన రాష్ట్రంలో అన్యాయం జరిగితే మహిళా కమిషన్‌కు సంబంధం లేదని అంటారా?. నీ పదవీ కాలం ఇంకో సంవత్సరం ఉంది. యేడాది పాటు వైసీపీ నాయకులు మహిళలను వేధిస్తే ఇలానే ఏదో ఒక వంక పెట్టుకుని వారిని రక్షిస్తావు. ఇలాంటి క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడం వైసీపీలో సంప్రదాయంగా మారింది. మేము ట్యాక్సులు కట్టిన డబ్బుతో నీకు ప్రభుత్వం లక్షలు లక్షలు జీతం ఇవ్వడం లేదా?. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అసభ్య పదజాలంతో తిడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తావు. మా నుంచి రియాక్షన్ వస్తే టీడీపీ సోషల్ మీడియాపై కేసులు పెడతావు. మళ్లీ మీ పార్టీ 2029లో గెలిస్తే ఇలాంటి నేరస్థులనే ఇంకా పెంచి పోషిస్తుంది' అంటూ ఘాటు విమర్శలు గుప్పిస్తున్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్నపన తిరుమంజనం జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ చేశారు.యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల నివారణకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఏపిటియఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ



**అక్షరవిజేత,విజయనగరం ప్రతినిధి :**
మార్చి నెలలో జరగనున్న శాసనమండలి ఎన్నికలలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఏపిటియఫ్ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ పోటీ చేయుచున్నట్టు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కె.భానుమూర్తి ప్రకటించారు. విజయవాడలో రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి సింగరాజు భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. అంతకు ముందు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు జిల్లాలలో జరిగిన అభిప్రాయ సేకరణలో ఆరు జిల్లాలు ఏకగ్రీవంగా పాకలపాటి రఘువర్మ పేరును ప్రతిపాదించాయి. ఆ ప్రతిపాదనను రాష్ట్ర సబ్‌కమిటీ పరిగణలోకి తీసుకుని ఏకగ్రీవంగా రఘువర్మ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. గత ప్రభుత్వం హయాంలో విద్యారంగంలో జరిగిన సంక్షోభాలు, సమస్యల నివారణ జరగాలి అంటే ఏపిటియఫ్ అభ్యర్థి గెలుపు అనివార్యమని అందుకు రఘువర్మను అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నామని వారు తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ పరిధిలో ఉండే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు అందరూ రఘువర్మను రానున్న ఎన్నికలలో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కోరుతుంది. ఈ సబ్‌కమిటీ సమావేశంలో ఉపాధ్యక్షులు ఏ.శ్యాం సుందర్ రెడ్డి, టి.త్రినాధ, కొనంకి అశోక్ కుమార్, పి.వెంకటేశ్వర్లు, మత్రివాడ అనిత, కార్యదర్శులు డి. సరస్వతి, బి.ఏ.సాల్మన్ రాజు, సయ్యద్ చాంద్ భాషా, ఇ.వి. రామారావు, కొటాన శ్రీనివాసు, ఎన్ రవికుమార్, ప్రత్యేక ఆహ్వానితులు పి.పాండురంగ వరప్రసాదరావు, ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని పాల్గొన్నారు.

# గత రెండు రోజుల క్రితం కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కలుకుంట గ్రామంలో దళిత మహిళను కరెంటు స్తంభానికి కట్టేసి కొట్టిన వారు అరెస్ట్!



**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో :-**
12-9-2024 తారీఖున సాయంత్రం హరిజన గోవిందమ్మ కల్లుకుంట గ్రామం అను ఆమె పంట నష్ట పరిహారం కొరకు వేలిముద్ర వేయడానికి కల్లుకుంట గ్రామానికి సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తన రెండో కుమారుడు రాజు తో కలసి వచ్చినది.

ఇదే సంవత్సరం ఫిబ్రవరిలో గోవిందమ్మ (ఎస్సీ మాదిగ) కుమారుడు సప్పగు ఈరన్న ఇదే గ్రామానికి చెందినటువంటి చాకలి నాగలక్ష్మి (రజక కులము) లు ఇరువురు ప్రేమ వివాహం చేసుకున్నారు ఈ విషయంలో ఇరు కుటుంబాలకు మనస్పర్ధలు ఉన్నవి.

అందువల్ల గ్రామ పెద్దలు హరిజన గోవిందమ్మకు పరిస్థితులు చక్కబడేంతవరకు వారి తల్లితో ఎమ్మిగనూరులో ఉండమని సలహా ఇచ్చారు. గోవిందమ్మ కల్లుకుంట గ్రామంకు వచ్చిన విషయం తెలుసుకొని నాగలక్ష్మి యొక్క కుటుంబ సభ్యులు గోవిందమ్మ ఇంటి వద్దకు వెళ్లి ఆమెను అక్కడినుండి లాక్కొని వచ్చి చాకలి నాగరాజు ఇంటి వద్ద గల కరెంటు స్తంభానికి తాడుతో కట్టివేసినారు.

అంతట ఈ విషయం తెలిసినటువంటి గోవిందమ్మ చిన్న కుమారుడు రాజు %ఎఋశ్రీ% 100, పెద్దకడబూరు ఎస్సైకి సమాచారం తెలుపగా ఎస్సై మరియు వారి సిబ్బంది కల్లుకుంట గ్రామానికి చేరుకుని నాగరాజు ఇంటి వద్దకు వెళ్లగా అక్కడ గోవిందమ్మను కరెంటు స్తంభానికి కట్టివేసి ఆమెను నాగరాజు కుటుంబ సభ్యులు అందరూ చుట్టుముట్టి కాళ్లు చేతులతో కొట్టుతూ ఉండినారు. అంతట పోలీసులు ఆమెను కట్లు విప్పదీసి పక్కకు తీసుకెళుతుండగా మరొకసారి నాగరాజు కుటుంబ సభ్యులు మరియు ఇతర గ్రామస్తులు అందరూ ఆమెపై దాడి చేయడానికి ప్రయత్నించగా అతి కష్టం మీద పోలీసులు ఆమెను రక్షించి అక్కడే ఒక ఇంటి నందు పెట్టి తర్వాత అక్కడి నుండి ఆమెకు ఇబ్బంది కలగకుండా పోలీస్ జీపు నందు ఆమెను గ్రామం నుంచి బయటికి తీసుకొచ్చి కోసిగి పోలీస్ స్టేషన్ పంపినారు. అనంతరం 13-09-24 వ తేదీన ఉదయం 3:30 గంటలకు గోవిందమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరము సంఖ్య 95 /24 ఎస్సీ ఎస్టీ చట్టం కింద మరియు బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడమైనది.

అనంతరం ఈ కేసులో దర్యాప్తులో భాగంగా 13-9-24 వ తారీఖున సాయంత్రం 7: 45 నిమిషాలకు హనుమాపురం బస్టాండ్ వద్ద A6 చాకలి నాగరాజు A7 చాకలి హుస్సేనీ A8 చాకలి రాముడు A9 చాకలి భీమరాజు అలియాస్ భీముడు లను అరెస్టు చేసి ఆదోని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద 14-09-24 వ తారీఖున హాజరు పెట్టగా వారికి 27-9-2024 తారీఖున వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధించారు. తర్వాత 14-9-24 తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు కల్లుకుంట గ్రామం నందు A1 చాకలి భూలక్ష్మి A2 చాకలి నరసమ్మ A4 చాకలి లక్ష్మి A5 చాకలి పెద్ద రంగమ్మ A10 చాకలి గుండమ్మ లను అరెస్టు చేసి వారిని కూడా ఆదోని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్దకు రిమాండ్ కొరకు పంపడమైనది.

ఈ దాడి కేసులో పాల్గొన్న ముద్దాయిలను అందర్నీ అరెస్టు చేయడం జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడమైనది. గ్రామ ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఈ సంధర్భంగా విజ్ఞప్తి చేశారు. సబ్ డివిజనల్ పోలీస్అధికారి,

# పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి

జూపూడి ప్రభాకర్, రోజా, శ్యామల ఇందులో ఉన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో కీలక పదవుల్ని భర్తీ చేస్తున్న జగన్, తాజాగా అధికార ప్రతినిధుల విషయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పదవులు లేకపోయినా పార్టీ వాయిస్ ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్.. వినిపిస్తున్నారు. వీరికి తోడు ఇప్పుడు అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. ఇటీవల పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న రవిచంద్రారెడ్డి సాక్షి ఛానెల్ లో పార్టీ పెద్దలను విమర్శించి కలకలం రేపారు. సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన టార్గెట్ చేశారు. ఆ తర్వాత ఇతర యూట్యూబ్ ఛానెళ్లలో కూడా అలానే మాట్లాడారు. దీంతో పార్టీ అలర్ట్ అయింది. రవిచంద్రారెడ్డిని దూరం పెట్టింది. మీడియా ఛానెళ్లలో చర్చలకు వెళ్లేవారి లిస్ట్ ని ప్రకటించింది. ఈ జాబితాలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు.. వీరితోపాటు మరో 14 మంది పేర్లు ఉన్నాయి. వీరు మినహా ఇంకెవరూ వైసీపీ తరపున ప్యానెల్ డిస్కషన్స్ లో పాల్గొనకూడదని ఆదేశాలిచ్చారు. తాజాగా పార్టీ తరపున ప్రెస్ మీట్లు పెట్టేందుకు అధికారికంగా ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి రోజా ఇటీవల పార్టీతో కాస్త గ్యాప్ మెయింటెన్ చేస్తున్నట్టు పుకార్లు ఉన్నాయి. ఆమధ్య ఢిల్లీలో జరిగిన ధర్నాకు కూడా ఆమె హాజరు కాలేదు. ఆ తర్వాత విదేశీ యాత్రలో ఉండగా విడుదలైన ఆమె ఫొటో ఒకటి వైరల్ గా మారింది. తాజాగా విజయవాడ వరదలపై రోజా చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి.

ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులంతా జగన్ ని కలిశారు. రోజా కూడా ఆ మీటింగ్ లో ఉన్నారు. ఆ మీటింగ్ తర్వాతే రోజా పేరుతో కూడిన అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. యాంకర్ శ్యామల గత ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ పై ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. వైసీపీ ఓటమి తర్వాత కూడా ఆమె పార్టీతోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమెకు జగన్ కీలక పదవి ఇవ్వడం విశేషం. సినీ ఇండస్ట్రీలో ఉన్న శ్యామల వైసీపీ స్పోక్స్ పర్సన్ గా ఉంటే.. అటు మెగా ఫ్యామిలీకి, ఇటు నందమూరి ఫ్యామిలీకి కూడా వ్యతిరేకంగా మాట్లాడాల్సిన సందర్భాలు రావొచ్చు. కానీ ఆమె ప్రతిపక్షంలో ఉన్న వైసీపీతోనే కలసి నడిచేందుకు నిర్ణయించుకున్నారు. మరి పార్టీ వాయిస్ ని ఆమె ఎంత గట్టిగా వినిపిస్తారనేది ముందు ముందు తేలిపోతుంది.

## భారత సేవా రత్న అవార్డు అందుకున్న శ్రీరామ్ ఫౌండేషన్ టీం



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
సోమలరాజు ఫౌండేషన్ వారి వార్షికోత్సవం సందర్భంగా శనివారం బెంగళూరు లో నిర్వహించిన ఉత్తమ సేవా అవార్డుల కార్యక్రమంలో రాయదుర్గం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూషకు అరుదైన గౌరవం దక్కింది తను చేస్తున్నటువంటి సమాజ సేవలు ఆదర్శనీయం అంటూ అభినందనలు తెలియజేశారు సోమలరాజు ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు అవార్డు అందుకున్నారు

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వరయ్య

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**



గుమ్మగట్ట మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా ఈశ్వరయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల వల్ల దళితులకు న్యాయం జరగదు వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టును నియమించాలి!

**- నూర్ అహ్మద్**

**- మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి**

**- ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**

**అక్షర విజేత ఆదోని డివిజన్:**
కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం, కల్లుకుంట గ్రామానికి చెందిన ఒక దళిత మహిళ కుమారుడు ఒక బీసీ అమ్మాయిని ప్రేమ పెళ్లి చేసుకున్నాడనే కారణంతో అతడి తల్లిని స్తంభానికి కట్టేసి కొట్టి హింసించడం, ఒక మతిస్థిమితం లేని వ్యక్తికి పెళ్లి చేయించాలనుకోవడం అత్యంత హేయమైన చర్యలు కాబట్టి సదరు దుండగులను కఠినంగా శిక్షించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ



కేసుకు సంబంధించి దళిత మహిళలను దారుణంగా హింసించిన దుండగులపై అన్ని రకాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, మహిళలపై అట్రాసిటీ, మూక దాడులు మరియు మానవ హక్కులకు గౌరవానికి భంగం కలిగించినందుకు అన్ని రకాల సెక్షన్లలో కేసు నమోదు చేయాలని ఎంహెచ్పీఎస్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. సకాలంలో స్పందించి మహిళను కాపాడిన పోలీసు వారికి ఎమ్. హెచ్.పి.ఎస్. తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా దళితులపై ఇంకా దాడులు జరగడం అమానుషం. రాజీవ్ గాంధీ తెచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వల్ల పరిస్థితిలో కొంత మార్పు వచ్చినా సమూలంగా ఇంకా పూర్తిగా సమాజం మారవలసి ఉందనే విషయం ఈ సంఘటన తెలియజేస్తుంది. దళితులు అనగానే చెట్టుకు కట్టేయడం,స్తంభాలకు కట్టేయడం, కొట్టడం, దాడులు చేసి హింసించడం పరిపాటి అయిపోయింది. కానీ దళితులు మరియు ఇతర వర్గాల మధ్య దూరం తగ్గించేందుకు ప్రభుత్వము పాఠశాలల స్థాయి నుంచి కూడా కసరత్తు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాము. ఈ కేసులో వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టును నియమించి నిందితులను సత్వరం శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరొక్కసారి డిమాండ్ చేస్తున్నాము.

# వేద స్కూల్లో హిందీ భాషా దినోత్సవం







**అక్షర విజేత చిలకలూరిపేట**

స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్లో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందీ భాషా ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ విద్యార్థిని, విద్యార్థుల ప్రసంగాలు హిందీ భాషకు కృషి చేసిన కవుల గురించి, మరియు కవితలు రాగయుక్తంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థినీ, విద్యార్థులకు హిందీ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి హిందీ అధికారిక భాష మరియు జాతీయ భాషగా గుర్తింపు పొందిన రోజు సెప్టెంబర్ 14వ తేదీ అని తెలియజేశారు .మొట్టమొదట హిందీ భాషా దినోత్సవం 1953వ సంవత్సరమున జరిగినది. 1949,సెప్టెంబర్ 14న జాతీయ భాషా దినోత్సవం గా ఆవిర్భవించింది.రాజేంద్ర సింగ్ తన 50వ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీ నిర్ణయించటం జరిగింది. హిందీ భాష భారతీయుల ఐక్యతను జాతీయతను పెంపొందించడమే కాక స్వాతంత్ర సాధనకు ఎంతగానో ఉపకరించినది అనడంలో ఎటువంటి సందేహం లేదు. హిందీ భాషలో అనేకమైన కవులు మరియు కవయిత్రిలు ఉన్నారు. హిందీలో రామాయణమును సంత్ తులసీదాసు వ్రాశారు. హిందీలో అంథకవిగా పేరుపొందిన సూరదాసు గురించి ప్రాముఖ్యంగా చెప్పుకోవచ్చు .ఆధ్యాత్మిక మరియు సామాజిక భావజాలాలతో నిండి ఉండే విధంగా హిందీ భాష వ్యాప్తి కొరకు ఎంతోమంది ఆధునిక కవులు కృషి చేశారు అనటంలో సందేహము వలదు .ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపల్, ఆపరేషన్ హెడ్ జోసఫ్ ఇన్చార్జ్ శ్రీలక్ష్మి హిందీ అధ్యాపకులు కవిరాజు మరియు స్వప్న , ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్లారావు తలి చిత్రపటానికి నివాళులర్పించిన ధూళిపాళ్ల...



**అక్షర విజేత చిలకలూరిపేట**

మాజి మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తల్లి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. వారి చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ , గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు...

# వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందచేత

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామానికి చెందిన బిరుదుగడ్డ రవీంద్ర కిడ్నీ సంబంధిత వ్యాధికి గురి కావడంతో వైద్య చికిత్స నిమిత్తం ఐదువేల రూపాయలను రైతు నాయకులు గద్దె మునేశ్వరరావు రవీంద్రకు ఆర్థిక సహాయం చేశారని హైస్కూల్ కమిటి చైర్మన్ బొంతా సోమరాజు తెలిపారుద



# మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన భాష్యం స్కూల్ విద్యార్థులు

## నియోజవర్గ స్థాయి పోటీలకు ఎంపిక

## ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి జడ్ పి. హెచ్ స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్ అండర్ 14,17 బాల బాలికల విభాగాల్లో దేవరపల్లి భాష్యం స్కూలుకు చెందిన 35 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జె. దుర్గా ప్రసాద్,ఎస్ మంజులను భాష్యం జోనల్ ఇంచార్జ వి ఆంజనేయులు అభినందించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి భాష్యం స్కూల్ నందు వ్యాయామం క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనారు.







# యర్నగూడెం వేంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం ఎర్నగూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు పరివర్తన ఏకాదశి భాద్రపద శుక్ల ఏకాదశిని పరివర్తన ఏకాదశి అని పిలుస్తారు అని భక్తులు తెలియచేస్తున్నారు. పరివర్తన ఏకాదశికి మన ప్రకృతి లో వచ్చే మార్పులకు సంబదించినదిగా పరిగణిస్తారు ఈరోజునే శ్రీ మహా విష్ణువు వామన అవతారాన్ని ఎత్తి మహాబలిని పాతాల లోకానికి పంపిస్తాడు.పరివర్తన ఏకాదశి రోజు వామన అవతరాన్ని పూజించడం వలన బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులని సేవేస్తే కలుగు ఫలం లబిస్తుందని భక్తులు నమ్మకం

# చుక్కలు చూపిస్తున్న కూర గాయలు ధరలు

## రోజురోజుకు పెరుగుతున్న ధరలు

## బెంబేలెత్తిపోతున్న ప్రజలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో కూరగాయల చుక్కలు చూపిస్తున్నాయి.కూరగాయల దుకాణం వద్దకు వెళ్లాలంటేనే భయమేస్తుందని కొనక తప్పట్లేదని సామాన్య మధ్యతరగతి జీవులు వాపోతున్నారు. ఉల్లిగడ్డలు కిలో 60 రూపాయలు, చిక్కుడుకిలో120ఆకాకర160వంకాయలు బీర 80రూపాయలు కాగా బెండ కాకర 60దొండ ఆలుగడ్డలు50. టమాట, 80. కాగా ఆకుకూరలు మరింత గిరాకీ అయ్యాయిమరో నెలరోజులు పైగా ఈ ధరలే వుండవచ్చని అధిక ధరల కారణంగా కొనుగోలు దారులు కూరగాయల వినియోగం తగ్గించారని కూరగాయల దుకాణం యజమాని వెంకన్నబాబు తెలిపారు



# విజయవాడ వరద బాధితులకు లక్ష రూపాయలు

## ఆర్థిక సాయం అందించి నదేశం నాయకులు

**అక్షరవిజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల సూర్యారావు విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను ఎమ్మెల్యే కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా గ్రామానిక ి చెందినతెలుగు దేశంనాయకులు గారపాటి వెంకట కృష్ణ ముళ్ళపూడి మోహన రావు కుందుల రాధా కృష్ణ, కుందుల మోహన్ సురేంద్ర , కలగర గంగారావు కలగర సత్యనారాయణ కలిసి విజయవాడ వరద బాధితుల సహాయం నిమిత్తం మరో 50000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరిని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అభినందించారు. విపత్తుల్లో అందించే ఆర్థిక సహాయం ఆయ కుటుంబాలకు తోడుగా నిలుస్తుందని అన్నారు.



## వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం

### కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం మలకపల్లి గ్రామస్తులు. విజయవాడ వరద బాధితులకు తమవంతుగా ఆర్థిక సహాయంగా గ్రామానికి చెందిన మద్దిపాటి ప్రకాష్ విజయవాడ వరదబాధితుల సహాయార్థం 2,30000/-కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు కి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు. ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు నెలల జీతం ఇవ్వాలంటూ రోడ్డెక్కిన పారిశుద్ధ్య కార్మికులు

**అక్షర విజేత, విస్సన్నపేట**

విస్సన్నపేటలో పారిశుద్ధ కార్మికులు నిత్యం శ్రమిస్తూ రోడ్డుపై ఉన్న చెత్తను తొలగిస్తూ తమ శ్రమను ధారపోస్తూ వస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలు జీతాలు రాకపోవడంతో శనివారం బస్టాండ్ సెంటర్ వద్ద ఆందోళన చేపట్టారు.మేజర్ పంచాయతీ అయిన విసన్నపేట కు ఒక ట్రాక్టర్ తో చెత్త ఎలా ఎత్తివేగలమని, చీపుర్లు కూడా సరిగా లేవని అయినప్పటికీ విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్నామని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు.సేకరించిన వివరాల ప్రకారం ప్రస్తుత జీతాలు సవ్యంగానే జరుగుతున్నాయని జరిగే నెల మాత్రమే ఇవ్వవలసి ఉంటుంది గతంలో నాలుగు నెలలు జీతాలు ఆలస్యం కావడంతో ఎదురుచూస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీ నుండి సరైన సమాధానం రాకపోవడంతో ధర్నా చేపట్టారు. సర్పంచ్ భర్త పారిశుద్ధ్య కార్మికులను సముదాయించేందుకు ప్రయత్నించారు వచ్చే గురువారానికి సమస్య పరిష్కరిస్తామని



### తెలియజేయడంతో ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు

పంచాయతీ సెక్రెటరీ హరికుమార్ వివరణ..

ప్రస్తుతం ఆందోళనకు కారణమైన జీతాల సమస్య గతం నుండి ఉందని, ఇప్పటి సమస్య కాదని తెలిపారు 15 నెలలు స్టాంప్ డ్యూటీ లేదని స్టాంప్ డ్యూటీ పడగానే చెల్లిస్తామన్నారు. స్టాంప్ డ్యూటీ సర్దుబాటును బట్టి బిల్లులు పెట్టడం జరుగుతుందని తెలిపారు తాను విధుల్లో చేరిన రోజునే పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేశారని, అప్పటికి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గతంలో సర్దుబాటు చేస్తామని అప్పటి నేతలు తెలిపారు అన్నారు. పారిశుద్ధ్యనికి కావలసిన పరికరాలు ఎప్పటికప్పుడు సర్పంచ్ ద్వారా అందుతున్నాయని .అప్పటినుండి ఇప్పటివరకు పెండింగ్ లేకుండా సర్దుబాటు చేసుకుంటూ వస్తున్నానని ఒక నెల నిధులు కూడా సర్దుబాటులో ఉన్నాయన్నారు. గతంలో పెండింగ్ కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం విజయవాడలోని వాంబే కాలనీలో సెకండ్ లెవెల్ వెరిఫికేషన్ లో ఉన్నానని తెలిపారు.

# వరద బాదితుల సహాయార్థం ముందుకు వచ్చిన విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్

**అక్షర విజేత,విస్సన్నపేట**

భారీ వర్షాల కారణంగా అతలాకుతలమైన విజయవాడ వరద బాధితుల సహాయార్థం విస్సన్నపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఆర్యవైశ్య నాయకులు ముందుకు వచ్చారు. ఆర్యవైశ్య నాయకులు కుక్కడపు శ్రీరాంబాబు సేకరించిన లక్ష రూపాయల నగదు, వస్తు రూపేణా సుమారు రూ. 3 లక్షలు మొత్తం నాలుగు లక్షల రూపాయలు వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ గా శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాస రావు చేతుల మీదుగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆదివారం అందజేయనున్నారు.



## ప్రత్తిపాటి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర



**అక్షర విజేత చిలకలూరిపేట**

మాజి మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర , గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావులి....

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఫుట్బాల్ మరియు జూడో సెలక్షన్స్

**అక్షర విజేత ఉమ్మడి గుంటూరు జిల్లా**

స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో లో ఉమ్మడి గుంటూరు జిల్లా ఫుట్బాల్ మరియు జూడో సెలక్షన్స్ ఈనెల 18-9 -2024 తేదీన నిర్వహించబడతాయి ఫుట్బాల్ అండర్ 17 బాలుర మరియు బాలికల ఎంపికలు కోడెల శివప్రసాద్ స్టేడియం నర్సరావుపేటలో నిర్వహించబడతాయి జూడో అండర్ 14 మరియు అండర్ 17 బాలుర మరియు బాలికల ఎంపికలు ఎ . యమ్.జి హై స్కూల్ చిలకలూరిపేట లో నిర్వహించబడతాయి ఎంపికులకు వచ్చువారు ఆధార్ కార్డు స్టడీ సర్టిఫికేట్ బర్త్ సర్టిఫికేట్ వారి వెంట తెచ్చుకోవలెను అని ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి లు తెలిపారు.

## గణనాథుని విగ్రహంవద్ద పత్యేక పూజలో పాల్గొన్న సి. ఐ గిరిబాబు

**అక్షరవిజేత,** విస్సన్నపేట

ఎన్.టి.అర్ జిల్లా విస్సన్నపేటలోని ఆకుల వారి బజారులో ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహం వద్ద తిరువూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ కె.గిరిబాబు ప్రత్యేక పూజలో , అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట ఎస్.ఐ పి.రామకృష్ణ,టి.డిపి నాయకులు రెడ్డి వెంకటేశ్వరరావు, ఆకుల రాధాకృష్ణ ,అడపా శ్రీనివాసరావు విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## విజయవాడ వరద బాధితులకు 25000 ఆర్థిక సాయం అందించిన తెలుగు దేశం



**అక్షర విజేత,దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంకొవ్వూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో విజయవాడ వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు 25 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావుకు అంద జేశారు.కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన తెలు గుదేశం సీనియర్ నాయకులు చౌటుపల్లి సూర్యనా రాయణ 10000 చౌటుపల్లి రాము 5000కొక్కిరిపాటి రాజు 5000మింటిమి పవన్కుమార్ 5000 వరద బాధితుల సహాయం నిమిత్తం మొత్తం 25,000 కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టూ మాన్ కమిటీ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు.

# వరద బాధితుల సహాయార్థం రూ.30వేలు ఆర్థిక సహాయంను అందించిన ఐ.టి.బి.పి.ఎఫ్ తెలుగు జవాన్‌లు

అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో

ఎక్కడో ఇండియా–చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తూ దేశ సేవలో ఉన్న జవాన్ లు విజయవాడ వరద బాధితుల గురించి తెలుసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో పట్టణంలో ఆ వరదలో అనేక ఇల్లులు నీట మునిగి చాలా నష్టం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న ఐ.టి.బి.పి.ఎఫ్ (ఇండో–టిబిటేన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్ లు చలించిపోయి వరద బాధితులకు సాయపడాలని సమాజం పట్ల తమకు ఉన్న సేవా భావాన్ని తెలియజేసేలా తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం రూ. 30 వేలు విరాళాలు సేకరించి బాధిత కుటుంబాలకు ఐ.టి.బి.పి.ఎఫ్ ఏ.ఎస్.ఐ.హలవత్ నాగేశ్వరావు (కూసుమంచి, ఖమ్మం జిల్లా ) ద్వారా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు కి వారి కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు రూపంలో ఇచ్చారు.ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం గొప్ప మనసుతో సమాజానికి తమ వంతు వీలైనంత సహాయం చేయడానికి ముందుకు వచ్చి విరాళం ఇచ్చిన ఐ.టి.బి.పి.ఎఫ్ (ఇండో–టిబిటేన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్లును పోలీస్ కమిషనర్ ఐ.టి.బి.పి.ఎఫ్ ఏ.ఎస్.ఐ.హలవత్ నాగేశ్వరావు ద్వారా అభినందనలు తెలిపారు. ఈ విధంగా



సమాజానికి మన వంతు వీలైనంత సహాయం అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, సహాయం చేయడానికి గొప్ప మనసు ఉంటే సరిపోతుందని అనడానికి మన ఐ.టి.బి.పి.ఎఫ్ తెలుగు జవాన్లు ఒక ఉదాహరణ అని అన్నారు. అంతే కాకుండా ఈ విషయం తెలుసుకున్న పలువురు వీరిని అబినంధించారు.

# ఆరు కోట్ల రూపాయలతో పట్టణ అభివృద్ధికి బృహత్తర పథకాలు సిద్ధం.........

## టిడిపి పార్టీ బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.





అక్షర విజేత కోటనందూరు.

6 ఆరు కోట్ల రూపాయలతో తుని పట్టణాభివృద్ధికి బృహత్తర పథకాలు సిద్దంగా ఉన్నాయని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో సభా నాయకుడు యనమల రామకృష్ణుడు చెప్పారు.ఇవాళ తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి టౌన్ సీనియర్ నేతలతో పట్టణాభివృద్ధి, పార్టీ పటిష్టత, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై యనమల సమీక్షించారు. అధికారంలోకి వచ్చిన మూడునెలల కాలంలోనే అభివృద్ధికి ఎమ్మెల్యే దివ్య బాటలు పరిచారని ఈఏడాది మరో ఆరుకోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని యనమల వివరించారు.అలాగే అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయడంలో పార్టీ యంత్రాంగం కీలక బాధ్యతలు వహించాలని కోరారు వరద బాధితులకు ప్రభుత్వ పరిహారం అందించడంలోనూ, రెమ్యునరేషన్ చేయించడంలో వివక్షతకు చోటివ్వరాదన్నారు.అలాగే పార్టీలో ప్రవేశాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన యనమల ప్రజాబలం ఉన్న విపక్షనేతలను ఆయా ప్రాంతాల్లోని నాయకుల ఏకాభిప్రాయంతో తెలుగుదేశం పార్టీ జాయిన్ చేసుకునేందుకు తన అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఈసమావెశంలో ఇనుగంటి సత్యనారాయణ,కసుమంచి శోభారాణి సత్యనారాయణ,మోతుకూరివెంకటేష్,మల్ల గణేష్, చింతంనీడి అబ్బాయి , దంతులూరి శ్రీనివాసరాజు, లంక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ దుర్గబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర విజేత, గోకవరం.

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఫోటోగ్రాఫర్ దుర్గాబాబు కుటుంబానికి అన్ని విధాల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అండగా నిలబడు తుందని గోకవరం మండల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంధం బుజ్జి అన్నారు. శనివారం మండలం లోని గంగంపాలెం గ్రామంలో కుటుంబాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి భార్య, కుమార్తె,కుమారుడు లకు ధైర్యం చెప్పారు. గోకవరం మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ వారు దుర్గ బాబు కుటుంబానికి 20,వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోకవరం మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంధం బుజ్జి మాట్లాడుతూ దుర్గబాబు ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ లో ట్రెజరర్ గా పని చేశారు. వారు ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కి చేసినటువంటి సేవలు మరువలేనివి అటువంటి వ్యక్తి మా మధ్య లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని దుర్గబాబు ఆత్మకు శాంతి కలగాలని అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు గంధం బుజ్జి, అధ్యక్షులు సన్నపు శాంతి బాబు, గౌరవ సలహాదారులు వంగలపూడి సూరిబాబు,



సెక్రెటరీ లోవ రాజు, గంగాధర్, చీకట్ల రాజు, కొండపల్లి సతీష్, చిట్టిబాబు, కార్తికేయ, బాబి,రత్నం రాజు, మణికంఠ,చింటూ జాయ్,తేజ లోకేష్, శివ పలువురు మండల ఫోటోగ్రాఫర్స్ దుర్గ బాబు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# దేవరపల్లిమాజీ సర్పంచ్అంబటి లక్ష్మి నాంచారమ్మ మృతి

## ఎంపీపీ కేవీకే దుర్గారావు సంతాపం

అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అంబటి లక్ష్మీ నాంచారమ్మ శుక్రవారం రాత్రి మృతి చెందారు.దేవరపల్లిలోని పలువురు నాంచారమ్మ మృతికి సంతాపాన్ని తెలియజేశారు. పార్థివ దేహం గ్రామ ప్రజలు సందర్శనార్థం ఆమె పెద్ద కుమారుడు అంబటి వీర వెంకట సత్యనారాయణ స్వగృహం వద్ద ఉంచారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ెలియజేశారు. పరామర్శించినవారిలో. తెలుగుదేశం నాయకులు. యాగంటి వెంకటేశ్వరరావు వైసిపి నాయకులు పచ్చ రాంగోపాల్, కృష్ణ బాబు, తదితర., గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు. నివాళులు అర్పించారు.



# నియెజవర్గ అభివృద్ధిపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం.........

## ఉప్పు చేరువు ఆక్రమాలపైమరోమారు సమీక్ష.........

## టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.

అక్షర విజేత కోటనందూరు.

ప్రభుత్వ నిబంధనలు కాదని ఎవరైనా అతిక్రమిస్తే ఉపేక్షించవద్దని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో సభాపక్షనేత యనమల రామకృష్ణుడు పునరుద్ఘాటించారు.తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వివిధ శాఖల అధికారులతో తుని నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన యనమల ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారిపై చర్యలకు వెనకాడరాదన్నారు.ఇసుక, గ్రావెల్ తవ్వకాలకు సంబందించి ప్రభుత్వం నుంచి కచ్చితంగా అనుమతులు ఉండాలన్నారు ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలని సంబందిత అధికారులను ఆదేశించిన యనమల గొల్ల అప్పారావు సెంటర్ లో అక్రమణలో నిర్మించిన భవనాన్ని తొలగించాలని అర్అండ్ బీ అధికారులను ఆదేశించారు.తుని మున్సిపాలిటీలో ఆక్రమణలు,అక్రమ కట్టడాలు జరుగుతుంటే ఏమి చూస్తున్నారనిమున్సిపల్ ఏఈ ప్రశ్నించారు.పట్టణంలో అన్ని లేఅవుట్లు ను పరిశీలించాలని సూచించిన చాలా చోట్ల కమ్యూనిటీ స్థలాలు అన్యాక్రాంతం అయినట్టు తన వద్ద సమాచారం ఉందని, అక్కడ నుంచి ఆక్రమణలు దారులను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అలాగే రైస్ రీసైకింగ్ కు అడ్డుకట్ట వేయాలని,ఇది ప్రభుత్వ పాలసీ అన్నారు.త్రాగునీటి సరఫరాలో అలసత్వం చూడరాదని,పైడికొండలో మంచినీటి ఇబ్బందుల్లో ప్రజలు ఉన్నారని ఆర్డబ్ల్యూఎస్ అధికార్ల దృష్టికి తీసుకొచ్చిన యనమల ప్రజా అవసరాలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.రోడ్లదుస్థితి పై ఆరా తీసిన ఆయన సీఆర్ఎస్ నిధులతో మరమ్మత్తులు చేయించాని సూచించారు .

### ఉప్పు చెరువు ఆక్రమణపై మరోమారు సమీక్ష

గత పాలకులు గజం జాగా కనిపిస్తే చాలు కబ్జా చేసుకునేవారు.ఆది నాయకుడి నుంచి కింద స్థాయి నాయకుందరూ ఇదే తంతు.అంతే యనమల మాత్రం గజం కాదుకదా అడుగు స్థలం ఆక్రమించినా వదలను బొమ్మాళి అన్నట్టు న్నారు తొండంగి మండలం కోదాడ ఉప్పు చెరువు ఆక్రమణపై ఆర్డీవో,తహాశీల్దార్, మత్స్య శాఖ అధికారులతో మరో మారు సమీక్షించిన యనమల ఆక్రమణలను తొలగించడంతో పాటు చేపల చెరువులను గుర్తించి లైసెన్సులను రద్దు చెయ్యాలి ఆదేశించారు, ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, తాసిల్దార్ సుభాష్, మున్సిపల్ ఏఈ అభిలాష్ తదితరులు పాల్గొన్నారుద.



# వైభవంగా దిగవ హరిజనవాడ గణపతి నిమర్జనం





రామసముద్రం సెప్టెంబర్ 14 అక్షర విజేత.

రామసముద్రం మండల కేంద్రంలో కొనసాగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలు శనివారం దిగవ హరిజనవాడ కి చెందిన వినాయక నిమర్జనం అంగరంగ వైభవంగా జరిగింది. దిగవ హరిజనవాడకు చెందిన యువత, పెద్దలు చిన్నలు సైతం రంగులు చల్లుకుంటూ పురవీధులలో స్వామివారిని ఊరేగిస్తూ డీజే పాటలకు వాడుతూ పాడుతూ వసంతాల చల్లుతూ స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.మహిళలు స్వామివారికి ఇంటి అంత కర్పూర హారతులు పట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెక్ పోస్ట్ కూడలిలో భారీ సంఖ్యలో వసంతాల చల్లుకుంటూ నూట ఒక కొబ్బరికాయని స్వామివారికి సమర్పించారు. నిమజ్జనోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎస్ఐ వెంకటసుబ్బయ్య పోలీసులు ఎలాంటి అవార్చనయ సంఘటనలో చోటు చేసుకోకుండా ట్రాఫిక్ నియంత్రించారు. ఈ కార్యక్రమంలో దిగవ హరిజనవాడ పెద్దలు యువత చెల్లెలు తదితరులు పాల్గొన్నారు.



# రథంపై విహరించిన.... కాణిపాక వినాయక స్వామి..

- వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథంపై విహారం
- ఉభయదారులుగా కాణిపాకం గ్రామస్తులు...పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- మొక్కులు చెల్లించుకుంటూ ఉత్సవ మూర్తులను దర్శించుకున్న భక్తులు
- భక్తులు ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణలు
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు, ప్రసాదాలు పంపిణీ

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**

శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడవ రోజున శని వారం రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు , ఉభయ దారులు, భక్తులు నిర్వహించారు. కాణిపాకన చెందిన వంశస్థులు పల్లకిపై పూజ సామాగ్రిని తీసుకువచ్చి మూల విగ్రహానికి వేకువ జామున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అలంకరణ మండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాది పూజ కార్యక్రమాలు, కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి పల్లకిపై స్వామివారిని తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించబడిన రథంపై ఆశీస్సులు గావించారు. ఈ నేపథ్యంలో 14 గ్రామాల నుంచి కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరి సాయి... గణేష్ మహారాజ్ కి జై... గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారి రథాన్ని కాణిపాకం పురవీధులలో విరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన అశ్వదలాలు, కోలాటాలు, వేషధారణలు, మేళతాల మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కాణిపాకం పురవీధుల్లో విహరించిన రథాన్ని దేవస్థానం పుష్కరిణి పక్కగా చివరకు నిలపడంతో భక్తులు బొరుగులు మిరియాలు చల్లుతూ గణపయ్యను స్మరించుకున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, కాణిపాకం దేవస్థానం ఈవో గురు ప్రసాద్ లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక ఉబయదారులు, గ్రామస్తులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించుకుని దర్శించుకున్నారు.ఫోటో రైట్ అప్ – బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాణిపాకంలో రథోత్సవ కార్యక్రమం... చిత్రమాలిక






# జక్కంపూడి వరద బాధితులకు దుస్తులు పంపిణీ.




**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

## దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.

విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీలో వరద బాధితులకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం సాయంత్రం దుస్తులను పంపిణీ చేశారు. మొత్తం 260 బ్లాకులలో ఉన్న వరద బాధితులు అందరికీ దుస్తుల కిట్ లను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు వెల్లడించారు. కాలనీలో దుస్తుల పంపిణీకి ప్రత్యేకంగా టీములను ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రతి వరద బాధితునికి దుస్తులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా వాసు, గొల్లపూడి తెలుగుదేశం, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సేవా రత్న అవార్డు అందుకున్న శ్రీరామ్ ఫౌండేషన్ టీం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

సోమలరాజు ఫౌండేషన్ వారి వార్షికోత్సవం సందర్భంగా శనివారం బెంగళూరు లో నిర్వహించిన ఉత్తమ సేవా అవార్డుల కార్యక్రమంలో రాయదుర్గం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూషకు అరుదైన గౌరవం దక్కింది తను చేస్తున్నటువంటి సమాజ సేవలు ఆదర్శనీయం అంటూ అభినందనలు తెలియజేశారు సోమలరాజు ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు అవార్డు అందుకున్నారు



# గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు



**రామసముద్రం సెప్టెంబర్ 14 అక్షర విజేత.** మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం.ఆలాగే చెంబకూరు రోడ్డులోని శనేశ్వర స్వామి ఆలయంస్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖలో నూతన ఉత్సాహం ..

సెబ్ రద్దు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పునర్వ్య వస్థీకరణ... ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు పాలాభిషేకాలు...

**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లో ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది. గత వైసీపీ ప్రభు త్వం కొత్త మద్యం పాలసీ తీసుకు వచ్చి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ రూపకల్పన సమయంలో సెబ్ రద్దు చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో హర్షం వ్యక్తం అవుతోంది. ఎక్సైజ్ శాఖలో 70 శాతం మందిని సెబ్ లోకి తీసుకోవడం, ఎటువంటి అధికారాలు కల్పించక పోవడం, మరో వైపు కేవలం 30 శాతం మందితో ఎక్సైజ్ నిర్వీర్యం కావడంతో అధికారులు, సిబ్బంది నాలుగేళ్లు నలిగిపోయారు.ఈ నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం సెబ్ రద్దు చేసి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ దిశగా అడుగులు వేస్తుంది. అనంతరం ఎక్సైజ్ స్టేషన్లలో ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు పాలాభిషేకాలు చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు అనంతరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కే విఎన్ ప్రభు కుమార్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2020 మే 10న జీవో 41 జారీ చేసింది. ప్రొహబిషన్ మరియు ఎక్సైజ్ శాఖకు ఆదో చీకటి జీవో. ఎవరితోనూ చర్చించకుండా గత ప్రభుత్వం సెబ్ ఏర్పాటు చేసింది.ఎక్సైజ్ శాఖ నుంచి 70 శాతం మందిని సెబ్ లోకి పంపించారు. 30 శాతం మందితో ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేశారు. ఇసుక ఎర్ర చందనం, మన్యం అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ నిరోధం తదితర భాధ్యతలు కు అప్పగించిన ఎటువంటి రిజిస్ట్రేషన్ అధికారాలు కల్పించలేదు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చేందుకు డిపార్టెంటును బలిచేశారు. ఫలితంగా ప్రభుత్వం ఆదాయం పడిపోయింది. మద్యం ధరలు పెంచేయడంతో నాటు సారా కు డిమాండ్ పెరిగింది నాటు సారా గంజాయి నిర్మూలన చేసే విధంగా కార్యక్రమాలు చెప్పడతం, ప్రభుత్వ ఆదాయం పెంచుతామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలియజేశారు . సెబ్ రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ భీమవరం స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ కె వి ఎ న్ ప్రభుకుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. గతంలో ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేసిన కొల్లు రవీంద్ర ఇప్పుడు రెండో సారీ ఎక్సైజ్ శాఖకు మంత్రి కావడం తమ అదృష్టంగా భావిస్తున్నాం. శాఖ కమిషనర్ గా పనిచేసిన ముఖేష్ కుమార్ మీనా ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఉండటం అనేది ఆనందదాయకమైన విషయం ఎక్సైజ్ శాఖ కమిషసర్ నిశాంత్ కుమార్ ఫైల్స్ వేగ వంతంగా నడిపి సెబ్ రద్దుకు సహకారం అందించినందుకు గాను ఆయనకు ప్రత్యేక అభినం దనలు తెలియజేశారు కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బంది సిఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు





# వినంద, వివేకా విద్యాసంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.......

**అక్షర విజేత కోటనందూరు.**
గ్రామీణ విద్యార్థులను విజ్ఞాన గనులుగా తీర్చిదిద్దటంలో వినంద, వివేకా విద్యాసంస్థలు ముందంజలో ఉంటాయని ఆ సంస్థ అధినేతలు గరగా సుబ్బారావు, గరగా ఏడుకొండలు అన్నారు. కాకినాడ జిల్లా, తుని పట్టణంలో ఉన్న విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను మేథో సంపన్నులుగా తీర్చిదిద్దిన ఘనత వివేక వినంద విద్యాసంస్థలకు దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం అతిథులు తోట నగేష్, కూసుమంచి శోభారాణి సత్యనారాయణ, కలిదిండి సత్యనారాయణ రాజు, కే సత్యనారాయణ, జూరెడ్డి చిరంజీవి, వై ఛానల్ సీఈవో పసగడుగుల రాంబాబు లను విద్యాసంస్థల అధినేతలు గరగ సుబ్బారావు, ఏడుకొండలు ఘనంగా సత్కరించారు.



# గణపతి మండపాలకు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష 20 వేల రూపాయలు విరాళాలు అందజేత...

## ఒక్కో గణపతి మండపానికి ఐదువేల రూపాయలు చొప్పున వితరణ..
## దళితవాడలోని మూడు గణపతి మండపాలకు 40,000 వేల రూపాయలుఅందజేత.

**అక్షర విజేత ,గోకవరం.**
గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా వాడ, వాడల వినాయక చవితి వేడుకలు ఎంతో వైభవంగా, భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ జరుపుకోవాలనే సంకల్పంతో, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఒక్కో గణపతి మండపానికి ఐదు వేల రూపాయల చొప్పున 19 మండపాలకు లక్ష ఇరవై వేల రూపాయలు భారీ విరాళాలు అందజేశారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో పలు వీధులు, కాలనీలో గణపతి మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆయా గణపతి మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లోని కంబాల శ్రీనివాసరావు కార్యాలయానికి విరాళాలు కోసం వచ్చారు. అమెరికాలో ఉన్న ఆయనకు రామసేన సభ్యులు ఫోన్లో విషయం తెలిపారు. ఆయన ఇక్కడ లేనప్పటికీ, తక్షణమే స్పందించి వారికి వెంటనే సహాయం చేయాలని రామసేన సభ్యులు ఆదేశించారు. ఆయన అదేశాల మేరకు రామసేన సభ్యులు గోకవరం గ్రామంలోని సూర్య ఫంక్షన్ హాల్ రోడ్డులోని వరసిద్ధి వినాయక, టీచర్స్ కాలనిలోని లక్ష్మి గణపతి వినాయక, డ్రైవర్ కాలనీ లోని సిద్ధి వినాయక, దళితవాడ సంజీవయ్య నగరంలోని వరసిద్ధి వినాయక, చిన్న పిల్లల ఏర్పాటు చేసిన సకలజ్ఞాన గణపతి, పాలెప్పు వారి తోటలోని వరసిద్ధి వినాయక మండపం వీటితో పాటు గోకవరం గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలోని 18 మండపాలకు ఒక్కొక్క మండపానికి ఐదువేల రూపాయలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే దళితవాడలోని వరసిద్ధి వినాయక మండపానికి ప్రత్యేకించి 30 వేల రూపాయలుతో పాటు మరో రెండు మడపాలకు పదివేలు తో కలిపి 40,000 వేలు నగదును ఉత్సవ కమిటీ సభ్యులకు రామసేన సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్ మాట్లాడుతూ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు వద్దకు ఎవరైనా సాయం కోసం వస్తే వారు ఏ కులం మతం అని చూడకుండా వారి కష్టాన్ని, బాధను మాత్రమే చూసి నీకు నేనున్నానంటూ ఆదరించి సహాయం చేసే ఏకైక వ్యక్తి కంబాల శ్రీనివాస రావు అని కొనియాడారు .. ఈరోజు హిందూ ధర్మాన్ని రక్షించడం కోసం, హిందూ అంటే మతం కాదని ధర్మం అని నమ్మి ప్రజల్లో చైతన్యం తీసుకురావడనికి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. గోకవరం తో పాటు చుట్టు పక్కల గ్రామాలలోని ఉన్న అనేక గణపతి మండపాలకు 5,000 రూపాయలు చొప్పున విరాళాలు అందించారని, దళితవాడలోని మూడు గణపతి మడపాలకు మాత్రం 40,000 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని, దీనిని బట్టి చూస్తే కంబాల శ్రీనివాసరావు కి దళితులపై, ఉన్న ప్రేమ, అభిమానాన్ని దళితులందరూ గుర్తించాలని కోరారు. గత ఏడాది నుంచి గణపతి మండపాలకు విరాళాలను అందజేస్తున్నారని, అదే స్ఫూర్తితో ఏడాది కూడా మండలంలో ఎన్ని మండపాలు ఉంటే అన్నిటికీ కూడా విరాళాలు అందజేయాలని రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తమకు ఆదేశించడం జరిగిందని వెల్లడించారు. ఆదివారం కూడా మరికొన్ని మండపాలకు విరాళాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్ట నూకేశ్వర విజయ్ కళ్యాణ్, పలు గణపతి మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు

**అక్షరవిజేత,భీమవరం :** పశ్చిమగోదావరి జిల్లా జిల్లా వ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్. పోలీస్, రెవెన్యూ సిబ్బంది. ఎన్ని కేసులు నమోదు చేసిన అక్రమార్కుల పద్ధతి మారటం లేదు జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి మంది పైగా రేషన్ వ్యాపారులు ప్రతి నెల పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ మార్గంలో కోళ్లు ఫారాలకు. చేపల చెరువులకు. రైస్ మిల్లులకు. వేల టన్నులు అక్రమ పద్ధతిలో రవాణా సాగుతుంది వారిపై ఎన్ని కేసులు నమోదు చేసిన మరలా తిరిగి వారు అదే పద్ధతిని కొనసాగిస్తున్నారు కొంతమంది అధికారుల వారికి అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయని సమాచారం వీరవాసరం మండలం చింతల కోటి గరువు కత్తులు శివాజీ అనే వ్యాపారి ఇంట్లో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేయగా 547 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.



# పురస్కారం అందుకున్న సొసైటీ టీం

**అక్షరం విజేత రాయదుర్గం ప్రతినిధిం** నాలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి బెంగుళూరు నగరంలో సోమలరాజు ఫౌండేషన్ వారు 12 వ వార్షికోత్సవం సందర్భంగా అందిస్తున్న జాతీయ పురస్కారానికి చేంజ్ ఫర్ సొసైటీ టీంకు పంపిన ఆహ్వానం మేరకు బెంగళూరు అంబేద్కర్ భవన్లో చేంజ్ ఫర్ సొసైటీ టీం వారు ముఖ్య అతిథుల అమృత హస్తాల మీదుగా కేపీ దొడ్డి గ్రామానికి చెందిన మంజునాథ్ పురస్కారం అందుకున్నారుమహిళా సభ్యులు అనిత, భారతి, రోజా, మదర్ థెరిస్సా పురస్కారం కు ఎన్నిక అయినట్లు తెలిసిందే. అనేక సేవా కార్యక్రమాలు సమాజానికి అందిస్తున్న చేంజ్ ఫర్ సొసైటీ టీం బెంగళూరు నగరంలో సోమలరాజు ఫౌండేషన్ వారు గుర్తించి పురస్కారానికి ఆహ్వానం పలకడం సంతోషంగా ఉందని, మరెన్నో సేవలు అందించడానికి ఇదొక ప్రస్తుతానికి భావిస్తున్నామని, సంస్థ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని, ఈ పురస్కారం దాతలకి అంకితం అని టీం సభ్యులు తెలిపారు. దాతలే దేవుళ్ళు గా కదులుతున్న మాతో, అనేకమంది సేవా భావంతో ముందుకు రావడం, అనేక సేవలు చేసే అవకాశాన్ని కల్పించడం భగవంతుడు ఇచ్చిన ఒక అవకాశమని భావిస్తా దేవుని ఆశీస్సులతో దాతల సహకారంతో, మరెన్నో సేవలు సమాజానికి అందిస్తామని తెలిపారు.




## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు



**అక్షరవిజేత,భీమవరం :**
పశ్చిమగోదావరి జిల్లా జిల్లా వ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్. పోలీస్, రెవెన్యూ సిబ్బంది. ఎన్ని కేసులు నమోదు చేసిన అక్రమార్కుల పద్ధతి మారటం లేదు జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి మంది పైగా రేషన్ వ్యాపారులు ప్రతి నెల పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ మార్గంలో కోళ్లు ఫారాలకు. చేపల చెరువులకు. రైస్ మిల్లులకు. వేల టన్నులు అక్రమ పద్ధతిలో రవాణా సాగుతుంది వారిపై ఎన్ని కేసులు నమోదు చేసిన మరలా తిరిగి వారు అదే పద్ధతిని కొనసాగిస్తున్నారు కొంతమంది అధికారుల వారికి అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయని సమాచారం వీరవాసరం మండలం చింతల కోటి గరువు కత్తులు శివాజీ అనే వ్యాపారి ఇంట్లో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేయగా 547 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## ఆకస్మికకక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం నియోజకవర్గం 5 మండలాలలోని పలు రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు రాయదుర్గం మండలంలోని ఆవులదట్ల మరియు రైతు సేవా కేంద్రం ఇబ్బందులను తనిఖీ చేశారు రైతులతో ఈ కేవైసీ వహించాలని పర్యవేక్షించారు మరియు రెండు రోజులలోపు 100% రైతు ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు అదేవిధంగా ఈ పంట నమోదు కూడా రానున్న రెండు రోజులలో పూర్తి చేయాలని కోరారు అనంతపురం జిల్లాలో మొత్తంగా 858634 ఎకరాలలో ఉద్యానవన వ్యవసాయ పంటలను సాగు చేయాలన్నారు ఇప్పటి వరకు 858634 ఎకరాలలో సాగుచేసిన వివిధ రకాల పంటలను పంట నమోదు చేయడం పూర్తి అవడంతో మొత్తం 100% శాతంను ఈ పంట నమోదు పూర్తి చేస్తామని తెలియజేశారు అదేవిధంగా





ఇప్పటి వరకు 42 శాతం రైతు ఈ కేవైసీ ని పూర్తి చేశామని 58 శాతంను ఈ రెండు రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మణి జిల్లాలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో సిబ్బంది వారు రైతులతో ఈ కేవైసీ చేయిస్తున్నారని తెలియజేశారు రాయదుర్గం నియోజకవర్గం లో 158521 ఎకరాలలో పలు రకాల పంటలు సాగు చేశారని మరియు 100% ఈ పంట నమోదు చేసాము అని తెలిపారు రాయదుర్గం నియోజకవర్గం నుండి 42% రైతు ఈ కేవైసీ పూర్తి చేశారని రానున్న రెండు రోజుల్లో 100% పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరమ్మ జిల్లా వ్యవసాయ అధికారిని అనంతపురం, లక్ష్మా నాయక సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం మరియు 5 మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపల్ కార్మికుడు చదలవాడ శ్రీనుకి మెరుగైన వైద్యం అందించాలి... ఐ.ఎఫ్ టి యు

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**
విజయవాడ రూరల్ పరిధిలోనిందకొండపల్లి మున్సిపాలిటీలో గత 24 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా చదలవాడ శ్రీను(45) వరద ముంపు ప్రాంతమైన ఫెర్రీలో వరద నీరు తొలగించే క్రమంలో పాము కాటుకు గురయ్యారు. ఆయనను ఐ.ఎఫ్ టి యు ప్రతినిధి బృందం సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడగా మెరుగైన వైద్యం అందిస్తామని , కార్మికుడికి అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారం రోజుల నుండి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కార్మికుడు పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం బాధాకరం అన్నారు. రక్త పింజర్ పాము కాటు వల్ల చేయిపై తీవ్రమైన ప్రభావం చూపడంతో చెయ్యి తొలగించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆ కార్మికుడికి పూర్తిగా కోలుకునే వరకు వైద్యం అందించాలని వారి కుటుంబ అవసరాలకు అవసరమే ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని ఐ.ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, నాయకులు కొప్పుల కుమార్, షేక్ మీరావాలి తదితరులు పాల్గొన్నారు.



# 26వ వార్డు బ్యాంక్ కాలనీలో పర్యటించిన పర్యటించిన బి ఎం సి కమిషనర్... లికె.రామచంద్రారెడ్డి...






**అక్షరవిజేత,భీమవరం :**
స్థానిక భీమవరం పట్టణంలో 26 వార్డ్ బ్యాంక్ కాలనీ నందు కమిషనర్ గారు కె.రామచంద్ర రెడ్డి, తనిఖీ చేశారు.. వార్డు పరిధిలో గల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేసేలా శానిటేషన్ సిబ్బంది పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు మరియు ప్రజలందరూ కూడా విరివిరిగా చెత్తను క్లాప్ వెహికల్స్ కు అందజేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించవలసిందిగా కమిషనర్ తెలియజేశారు. అదేవిధంగా వార్డుకు సంబంధించి ఏ విధమైన పైప్ లైన్ లీకేజ్ గాని డ్రైనేజ్ సమస్యలు గాని ఏమైనా ఉన్నచో వెంటనే తమ దృష్టి తీసుకువచ్చి త్వరితగతినే పనులు పూర్తిచేయ వలసిందిగా కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా మీకోసం వచ్చే ఫిర్యాదులను నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చి వెంటనే సంబంధిత కంప్లైంట్ దారుణతో మాట్లాడి రెక్టిఫై చేసిన తర్వాతే క్లోజ్ చేయ వలసిందిగా తెలియ జేశారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు వార్డు సచివాలయం సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# అల్లూరిసీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు...

**అక్షరవిజేత,భీమవరం:**
అల్లూరిసీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సహా యార్ధం దుస్తులు, దుప్పట్లు, బ్రెడ్స్, వాటర్ బాటిల్స్ మొదలగు వాటిని దాతల సహకారంతో సేకరించి తీసుక వెల్తున్నట్లు ఛైర్మన్ బి.బలరాం తెలిపారు.సహకరించిన దాతలు శ్రీమీనా బిస్కెట్స్ వారు 5వేల రొట్టెలు, హైదరాబాద్ అభయం ఫౌండేషన్ వారు 110 దుప్పట్లు, కుముదవల్లి గ్రామానికి చెందిన భూపతి రాజు రామకృష్ణంరాజు కుమారుడు సురేష్‌వర్మ 250 దుప్పట్లను, పెన్నాడ గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సివాజి రాజు 1000వాటర్ బాటిల్స్, పిప్పర గ్రామానికి చెందిన దాతలు దుస్తులు సహాయంగా ఇచ్చారు వారందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. వీటిని వరద బాధితులకు అందించేందుకు తీసకువెల్తున్నట్లు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు రావాలని అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఛైర్మన్ బి.బలరాం కోరారు.




# గాంధీనగర్ అంగన్వాడి సెంటర్ నందు ఘనంగా పోషకాహార మాస ఉత్సవాలు...





**అక్షరవిజేత,భీమవరం:**
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పరిధిలోగల అర్బన్ సెక్టార్ గాంధీ నగర్ లో గల అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.డి.పి.ఓ.టి.కే.వి .లక్ష్మీకాంతం మాట్లాడుతూ తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం గురించి మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి రక్తహీనత రాకుండా తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో గాంధీనగర్ డాక్టర్ మరియు సూపర్వైజర్ కె సరళ అంగన్వాడీ కార్యకర్త కే దుర్గా దేవి తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటిన తాళ్లపూడి మండల ఎన్డీఏ కూటమి శ్రేణులు వరద బాధితులకు రూ . 4,30,116 విరాళం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లాకొవ్వూరు నియోజకవర్గం ,తాళ్లపూడిమండలం.లోని ఎన్డీఏ కూటమి నాయకులువిజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తాళ్లపూడి మండలం పలు గ్రామాలు నుండి ఎన్డీఏ నాయకులు విరాళాలు సేకరించి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించటం జరిగింది. రాజకీయం అంటే ప్రజసేవ మాత్రమే అంటూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రాంతాలకు కులాలకు అతీతంగా ప్రజా సేవ చెయ్యటమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.ఏ రాజకీయం ఆశించక సేవ దృక్పథంతో ముందుకు వచ్చి స్వచ్ఛంధంగా విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. గజ్జరం గ్రామం నుండి 1,00,000 బల్లిపాడు గ్రామం నుండి 1,00,000 పోచవరం గ్రామం నుండి 90,000 అన్నదేవరపేట గ్రామం నుండి రూ : 90,000 తాడిపూడి గ్రామం నుండి 50116 తమ వంతు బాధ్యతగా విరాళాలు సేకరించి వాళ్ళ ఔదార్యన్ని చాటుకోవడం జరిగింది. తాళ్లపూడి మండలం నుండిమొత్తం : రూ 4,30,116 ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు కి అందజేయడం జరిగింది. ఈ మహత్తరకార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సీనియర్ నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ కంఠమణి రామ కృష్ణ అల్లూరి విక్రమాదిత్య, సూర్యదేవర రంజిత్ సమక్షంలో ఈ చెక్కులు అందజేశారు .





# అచ్చుతాపురం దళిత వాడలో ప్రజల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే నెహ్రూ

**నెహ్రూ ఆదేశాలతో మండల పరిషత్ నిధులు**
**4లక్షలతో మంచి నీటి పనులకు శ్రీకారం**
**కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు**
**ఎన్నికల హామీ నిలబెట్టుకున్న జ్యోతుల నెహ్రూ**
**దళిత నాయకుడు పిట్టా అరుణ్**

**అక్షర విజేత, గోకవరం.**
గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామ ప్రజల దాహార్తి తీర్చిన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ఎన్నో ఏళ్లుగా మంచినీటి కోసం కటకటలాడిన ఎస్సీ పేట కాలనీవాసులకు నెహ్రూ ఆదేశాలతో మంచినీటి బోరును శనివారం నాడు కొట్టించడం జరిగింది. స్థానిక ఎస్సీ పేటలో ఎన్నో సంవత్సరాలగా మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని,నీళ్లు వస్తే కుళాయిల నుండి బురద నీళ్లు వస్తున్నాయని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్సీ పేటలో జరిగిన మీటింగ్లో టిడిపి నాయకులు జ్యోతుల నెహ్రు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లో అచ్యుతాపురం గ్రామంలో ఎస్సీ పేటలో మంచినీళ్లు ఇస్తానని జ్యోతుల నెహ్రు హామీ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ పేటలో మండల పరిషత్ నిధులు 4లక్షలతో బోరు పనులకు,పైప్ లైన్ రిపేరుకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు,గ్రామ సర్పంచ్ వెంకటరామకృష్ణ, ఎంపిటిసి కొత్తపల్లి చినబాబు,స్థానిక టిడిపి నాయకులు కోలా ఏసుబాబు,కొత్తపల్లి సత్యన్నారాయణ,పిట్టా అరుణ్,వార్డు మెంబర్లు తాళాబత్తులశేఖర్, బండారు కృష్ణ శనివారం నాడు కొబ్బరికాయలు కొట్టి బోర్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు అచ్చుతాపురం గ్రామంలో మండల పరిషత్ నుండి నాలుగు లక్షల నిధులు కేటాయించడం జరిగిందని,శనివారం ఉదయం పనులు ప్రారంభించడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. స్థానిక దళిత నాయకుడు పిట్టా అరుణ్ మాట్లాడుతూ దళితవాడల అభివృద్ధి ఒక జ్యోతుల నెహ్రూ తోనే సాధ్యమని,అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేయగల సమర్థవంత
మైన నాయకుడు జ్యోతుల నెహ్రూనేనని అన్నారు.అంతేకాకుండా అచ్చుతాపురం గ్రామంలో పది రోజుల్లో 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు వేయించడం జరుగుతుందని,ఈ ఐదు సంవత్సరాల్లో సిసి రోడ్లు,సిసి డ్రైన్లు, అంగన్వాడి సెంటర్లు,జి ఎల్ ఆర్ ట్యాంకులు,అనేక అభివృద్ధి కార్యక్రమాలు మా ప్రియతమ నాయకుడు,జగ్గంపేట శాసనసభ్యులుజ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో చేపట్టనున్నామని అరుణ్ అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపన్నదొర,సచివాలయం కార్యదర్శి ప్రణవ్,అధికారి నాగేశ్వరరావు,నల్లల బుజ్జి,యవ్వాకుల సత్యనారాయణ,పెనుముచ్చ అచ్చయ్య, పెరుగురాంబాబు,దువ్వాని సురేష్ కుమార్,నల్లల సాయి,మద్ద చిట్టియ్య, బత్తుల కామరాజు,మద్ద నరసింహ,మైలపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఆక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్న డి హిరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**అక్షర విజేత డి హిరేహాల్ ప్రతినిధి**
అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హిరేహాళ్ మండలం నందు కర్ణాటక రాష్ట్రం అలకుంది గ్రామం నుండి డి హిరే హాల్ గ్రామంలోనికి ఆక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని వారి వద్ద మట్టికి సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో మైన్స్ అండ్ గయాలజీ డిపార్ట్మెంట్ వారికి పంపించడం జరిగింది.

